సూర్య
www.suryaa.com
16వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 24 నవంబర్ 2022 : పేజీలు 8

# పోలీసుల్లో అంతా ములాకతే

**■ రాజకీయ నాయకులకు తీసిబోము ■ కొందరు పోలీసుల వల్లే ఈ వ్యవస్థ**



సిటీ క్రైమ్ మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పోలీసుల పనితీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం చేయండి అని పోలీస్ స్టేషన్ కి వస్తే వచ్చిన వారికి నాలుగు దండకాలు చదివి పంపించేస్తున్నారు. నష్టపోయింది ఫిర్యాదు చేసిన వాడైతే పోలీసులు మాత్రం తప్పు చేసిన వాడిని వెనకేసుకొచ్చి ఫిర్యాదు చేసిన వాడిపై కేకలు వేస్తున్నారు. కేసు పెద్దదైతే ఒక పెద్ద మధ్యవర్తిని వారే సృష్టించి మేమున్నామంటూ నమ్మబలకి ఫిర్యాదు చేసిన వారిని నమ్మించి నట్టేట ముంచేసే పరిస్థితికి గ్రేటర్ హైదరాబాద్ పోలీసులు వచ్చారంటే ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఒక కేసులో నా బంగారం పోయిందని ఒక షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఆ పోలీసు ఎస్ఐ స్థాయి అధికారి మరో బంగారు షాప్ కు వెళ్లి కూడా ఫిర్యాదుదారున్ని మరి కొంతమంది పోలీసుల్ని తీసుకుని వెళ్లి బెదిరించి రావాల్సిన దానికంటే మరో 50% పైగా వసూలు చేసి ఆరోజు జరిగిన సిసి ఫుటేజ్ మొత్తాన్ని డిలీట్ చేయించి తన పని సులువు అయిందని తనతో వచ్చిన బంగారపు షాపు యజమాని దగ్గర తన వాటాలు తీసుకొని పక్కకు జరిగాడని విశ్వసనీయ వర్గాల సమాచారం .అయితే తమ షాపులో ఫిర్యాదుదారుడు

మిగాత 2లో

## ఎస్టీపీల దుర్వాసన కట్టడికి జలమండలి కసరత్తు

**అధునాతన సాంకేతికత వినియోగానికి అడుగులు**




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలో నూతనంగా నిర్మిస్తున్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీ) నుంచి దుర్వాసన రాకుండా కట్టడి చేసేందుకు గానూ జలమండలి కసరత్తు చేస్తోంది. ఇందుకు గానూ అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతను వినియోగించుకునేందుకు అడుగులు వేస్తోంది. ఇందుకోసం దేశంలోని వివిధ సంస్థలు రూపొందించిన సాంకేతికతను అధ్యయనం చేస్తోంది. నగరంలో 100 శాతం మురుగునీటి శుద్ధి లక్ష్యంగా సుమారు రూ.3,800 కోట్ల వ్యయంతో జలమండలి చేపట్టిన 31 ఎస్టీపీల నిర్మాణం శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం మూడు ప్యాకేజీల కింద నిత్యం 1257.50 ఎంఎల్డీల(మిలియన్ లీటర్ పర్ డే) మురుగు నీరు శుద్ధి చేయాలనే లక్ష్యంతో మొత్తం 31 మురుగునీటి శుద్ధి కేంద్రాలను(ఎస్టీపీ) జలమండలి నిర్మిస్తోంది. ఈ ఎస్టీపీలు దాదాపుగా జనావాసాలకు చేరువగానే ఉన్నాయి.

మిగాత 2లో

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన




**ఉప సభాపతి పద్మారావు**

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సివరేజి సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తున్నామని, ఆయా ప్రాంతాల్లో పైప్ లైన్ ల మార్పిడి పనులు పూర్తి చేసిన వెంటనే రోడ్ల పునర్నిర్మానాన్ని పూర్తి చేస్తామని ఉపసభాపతి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండి డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ సామల హేమతో కలిసి ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించారు. దాదాపు రూ.85 లక్షల మేరకు విలువ చేసే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. మధురానగర్ కాలనీలో రూ.40 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను, ఎస్ఆర్ ఆసుపత్రి వద్ద రూ.10 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నిధుల కొరత ఎదురు కాకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామని, అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేలా ఏర్పాట్లు జరుపుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ప్రజలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మధురానగర్ కాలనీ అభివృద్ధికి ఇప్పటికీ రూ.5 కోట్లు మేరకు నిధులను వినియోగించామని, కమ్యూనిటీ హాల్‌కు అదనంగా రూ.99 లక్షలతో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ నగర్‌లో కొత్త రోడ్డు నిర్మించాలని, శ్రీనివాస్ నగర్ లో సివరేజి సమస్యను పరిష్కరించడంతో పాటు ఇబ్బంది కరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని ఆదేశించారు. అదే విధంగా డెడ్ లాక్ బిల్డింగ్ సమస్యను పరిష్కరించేందుకు రూ.17 లక్షల అదనపు నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెరాస యువనేత తీగుల్ల కిరణ్ కుమార్ గౌడ్, కరాటే రాజు, అధికారులు ఆశా లత, కృష్ణ, సమన్వయ కర్తలు జలంధర్ రెడ్డి, రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**చందానగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన విప్ గాంధీ**



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ ఎన్క్లేవ్ లో రూ. 30 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం ,అభివృాఎద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోక జకర్గంను అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేసి ఆదర్శవంతమైన , నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.

మిగాత 2లో

# అన్నదాన ప్రభువు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్‌కు ఘన సత్కారం



## -సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత -సేవా కార్యక్రమాల ద్వారా ఆత్మ సంతృప్తి : ముద్దగౌని సతీష్‌కుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగత కొన్ని సంవత్సరాలుగా మాలలు ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్న దాన ప్రభువు, మల్లికార్జున భక్త సమాజం అద్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్‌ను తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మట్ట రాజు యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ బిసి యువజన నాయకుడు అయిన ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ విద్యార్థి దశ నుంచే విద్యార్థి ఉద్యమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తు దైవ సంకల్పంతోనే శాంతి సమాజం ఏర్పడుతుందని, ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక ఉల్లాసం చేకూరుతుందంటు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మల్లికార్జున భక్త సమాజం ద్వారా వందల మంది స్వాములకు గత కొన్ని సంవత్సరాలుగా సన్నిధానం ఏర్పాటు, వసతులు కల్పించడంతో పాటు స్వాములకు అన్నదానం చేయడం గురు స్వామి సేవా కార్యక్రమాలకు నిదర్శనమని ఇలాంటి ఇలాంటి యువజన, ఆద్యాత్మిక నాయకులు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ గురు స్వామి మాట్లాడుతూ సమాజ హితం కోరుతు ప్రతి ఒక్కరు తమకు చేతనైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. యువజన నాయకుడిగా, ఆధ్యాత్మిక వేత్తగా తనకు తోచినంతలో చేతనైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎంతో ఆత్మ సంతృప్తి దక్కుతుందని సతీష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్, సందీప్, పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఊటీ మాస్టర్ 2022ను ప్రకటించిన డ్రీమ్ వ్యాలీ గ్రూప్

## ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ)తో కలసి నిర్వహణ

హైదరాబాద్,మేజర్ న్యూస్ : డ్రీమ్ వ్యాలీ గ్రూప్ నేడిక్కడ ఊటీ మాస్టర్ 2022 ను ప్రకటించింది. ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ)తో కలసి దీన్ని నిర్వహించనుంది. ఇది డ్రీమ్ వ్యాలీ గ్రూప్ మొదటి ప్రొఫెషనల్ గోల్ఫ్ టోర్నమెంట్. దేశవ్యాప్తంగా ఐదు ప్రముఖ ప్రొఫెషనల్ గోల్ఫ్ టోర్నమెంట్ లలో ఒకటి. డ్రీమ్ వ్యాలీ గ్రూప్ సీఈఓ కె పృథ్వీ రెడ్డి, పీజీటీఐ సీఈఓ ఉత్తమ్ సింగ్ ముండీ ఈ సందర్భంగా మీడియా సమావేశం లో ప్రసంగించారు. ప్రొఫెషనల్ గోల్ఫర్లు (పలు టోర్నమెంట్లలో విజేతలు) యువరాజ్ సింగ్ సంధు, మను గండాస్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ నవంబర్ 24 నుంచి నవంబర్ 27 వరకు 4 రోజుల పాటు జరుగనుంది. ప్రొ-ఎఎం ఈవెంట్ నవంబర్ 23న డ్రీమ్ వ్యాలీ గ్రూప్ అభివృద్ధి చేసిన ఊటీ గోల్ఫ్ కౌంటీ (వికారాబాద్) లో జరుగుతుంది. విజేతకు ప్రైజ్ మనీ రూ. ఒక కోటిని నవంబర్ 27న బహుకరిస్తారు. పలువురు జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ క్రీడాకారులు ఇందులో పాల్గొం టారు. వర్ధమాన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇదో చక్కటి అవకాశం. స్ట్రోక్ ప్లే ఫార్మాట్ లో ఈ కార్యక్రమం ఉంటుంది. ఊటీ గోల్ఫ్ కౌంటీ అనేది చక్కటి పచ్చదనంతో ఉంటుంది. 18-హోల్ చాంపియన్ షిప్ గోల్ఫ్ కోర్స్. చెంతనే విలాసవంతమైన ఆవాసాలు, రిసార్టులు ఉన్నాయి. హైదరాబాద్ నగరంలోని గోల్ఫర్లకు గోల్ఫ్ గేమ్ ను సులభంగా యాక్సెస్ చేసేందుకు వీలుగా ఊటీ గోల్ఫ్ కౌంటీ నిర్మించబడింది.




డ్రీమ్ వ్యాలీ గ్రూప్ గతంలో పీజీటీఐ తో కలసి గోల్కొండ మాస్టర్స్ లాంటి ఎన్నో విజయవంతమైన టోర్న మెంట్లను స్పాన్సర్ చేసింది. ఊటీ మాస్టర్స్ 2022 అనేది ఊటీ గోల్ఫ్ కౌంటీ లో, హైదరాబాద్ లో చోటు చేసుకుంటున్నఈ విధమైన మొదటి టోర్నమెంట్. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గోల్ఫర్లు ఇందు లో పాల్గొంటున్నారు. డ్రీమ్ వ్యాలీ గ్రూప్ సీఈఓ పృథ్వీ రెడ్డి కంచర్ల మాట్లాడుతూ, ఇందులో పాల్గొనే వారి మధ్య గట్టి పోటీ ఉం డనుంది. ఎంతో మంది ప్రఖ్యాత గోల్ఫర్లు ఇందులో పాల్గొంటున్నారు. మేం గతంలోనూ పీజీటీఐతో కలసి పని చేశాం. భవిష్యత్ లోనూ మరెన్నో టోర్నమెంట్లలో వారితో కలసి పని చేయాలని కోరుకుంటున్నాం అని అన్నారు.

# గాయత్రీభవన్ పరిరక్షణ బాధ్యత తీసుకుంటాను

## బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ కార్తీక మాస ముగింపు కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సచివాలయనగర్ గాయత్రి భవన్‌లో కార్తీక మాస ముగింపు కార్యక్రమాలు బుధ వారం ఘనంగా జరిగాయి. కౌత సోమయాజులు అసోసియేషన్ శాశ్వత సభ్యులు కుటుంబ సభ్యుల వారి సహకారంతో రుద్రాభిషేకం, హోమం, లక్షపత్రి పూ, సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులుదేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణ కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగటానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తోడ్పాటు అందిస్తున్నారన్నారు. తాను కూడా నియోజకవర్గంలో బ్రాహ్మణ సమాజానికి వెన్నంటి ఉంటానని, గాయత్రి భవన్ పరిరక్షణ బాధ్యత తీసుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పోచంపల్లి శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి నందిరాజు లక్ష్మినారాయణ గౌరవాధ్యక్షులు మంగపతిరావు, వైదేహినగర్ నార్తకాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోగుల రాంబాబు, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నటుడు, ఆధ్యాత్మిక వేత్త సి.హెచ్.వి.ఆర్.కె మూర్తికి ఘన సత్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః నటులు, ఆధ్యాత్మిక వేత్త, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తికి ఘన సత్కారం జరిగింది. ఎన్జీఓస్‌కాలనీలోని ఆర్.ఎస్.ఎస్ గ్రౌండ్‌లో బుధవారం జరిగిన భగవాన్ శ్రీ సత్యసాయి జయంతి వేడుకల కార్యక్రమం సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ సాంస్కృతిక సంఘం, ఎన్జీఓస్‌కాలనీ సంక్షేమ సంఘం తరపున పెద్దలు వి.వి. సుబ్బారావు, పి.వి.కె సోమయాజులు, సాధూ శ్యాంప్రసాద్ సమక్షంలో పెద్దలు పంపన వెంకటేశ్వర్‌రావు, జానకి బుల్లయ్యలు మూర్తిని శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోతో బహుకరించారు. తన సేవా కార్యక్రమాలను గుర్తించి తనను సత్కరించడం సంతోషదాయకంగా ఉందని, పెద్దల ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంతో తన వంతుగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా సిహెచ్‌విఆర్‌కె మూర్తి తెలిపారు.

## కేక్ మిక్సింగ్ వేడుకలో రూట్స్ కళాశాల విద్యార్థులు



హైదరాబాద్,మేజర్ న్యూస్ : క్రిస్మస్ సీజన్ సందర్భంగా రూట్స్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది చైర్మన్ బి.పి. పడాల, రూట్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ అండ్ కలినరీ ఆర్ట్స్ లో జరిగిన కేక్ మిక్సింగ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుకలో అతిధులు, కార్పొరేట్ చెఫ్ సురేష్ కాలే, హయత్ ప్లేస్ సిడిసి రామకృష్ణ కూడా పాల్గొని విద్యార్థులకు కేక్ మిక్సింగ్ ఎలా చేయాలో మార్గనిర్దేశం చేశారు. కేక్ మిక్సింగ్లో పాల్గొనేందుకు కళాశాల విద్యార్థులు పెద్దఎత్తున తరలిరావడంతో ఈ కార్యక్రమం చాలా ఉత్సహంగా జరిగింది.

ఈ సందర్భంగా రూట్స్ కొలీజియం చైర్మన్ బి.పి.పడాల మాట్లాడుతూ, ఈ కేక్ మిక్సింగ్ వేడుకకు ఇద్దరు నిపుణులు చెఫ్లు సురేష్ కాలే, రామకృష్ణ పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.



హైదరాబాద్,మేజర్‌న్యూస్‌ః కార్తీకమాస మాస శివరాత్రి రోజున వేదపండితులు ఫణి శర్మ గారిచే నవగ్రహ, ఏకవార రుద్రభిషేకము, అభిషేకము చేస్తున్న రామాచార్యులు గారు వక్కలంక శ్రీనివాస్ రావు, కోదండ రామారావు, జనార్ధనరెడ్డి, కృష్ణా, ఆంజనేయులు పాలుగొన్న వారు మమత, సంధ్య, వాణి,రమాదేవి, శిరీష్, ఉమాదేవి, నళిని, పద్మ, సీత, విజయలక్ష్మి, అన్నపూర్ణ, కృష్ణకుమారి, కామినేని లక్ష్మి, జ్యోతి, సోమలక్ష్మి, రజనీ, ప్రశాంతి, నాగమణి, సువర్ణ, చైతన్య, శ్రీలక్ష్మి, అనంత వాణి, మరియు మహిళ భక్తులు తీర్ధ ప్రసాదము స్వీకరించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. కాశీ విశ్వేశ్వరుడి సంతర్పణ లో పాలుగొనీన ప్రతి ఒక్కరికీ పరమేశ్వరుడు, మరియు సీతారాముల లక్ష్మణుడు హనుమంతుని అందరి కీ ఆస్సిసులు కోరు కుంటున్నాను ఈరోజు అసోసియేషన్ సభ్యులు రామచార్యులు, ..బోస్, ఆంజనేయులు 5. గజ్జల ఆంజనేయులు ఉపాధ్యక్షులు వన్నడి శ్రీనివాస్ జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు ఫిట్ ఇండియా పండ్లు పంపిణీ




వనస్థలిపురం, మేజర్‌న్యూస్‌ఃవిశ్రాంత ఐపిఎస్, స్వేరోస్ ఫౌండర్, గురుకులాల మాజీ కార్యద ర్శి డా. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌతమినగర్‌లోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఫిట్ ఇండియా మీడియా ఇన్‌చార్జ్ తలారి గణేష్ కుమారులు అరటిపండ్లు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శివాజీ, ఠాగూర్, చంద్రబోస్, ఆశ్రమం వార్డెన్ సత్తార్, కో ఆర్డినేటర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరికి ప్రథమ చికిత్స చేసి మానవత్వం చాటిన ట్రాఫిక్ సిఐ



రాయదురం,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యకికి ట్రాఫిక్ పోలీస్ ప్రథమ చికిత్స చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో ఒక ఆటో , బుల్లెట్ వాహనం ఢీకొన డంతో ఇద్దరు వ్యక్తులు గాయపడగా అటువైపు వెళుతున్న రాయదుర్గం ట్రాఫిక్ సిఐ శ్రీనాథ్ ఆగి వారికి తగిలిన గాయాలకు ప్రథమ చికిత్స చేసి,ధైర్యము చెప్పి,వారి బంధువులకు పిలిచి 108 అంబులెన్స్ ద్వారా వారిని హాస్పిటల్ కి తరాలయించారు. ఈ మేరకు మానవత్వం చాటిన సిఐ శ్రీనాథ్ కు స్థానికులు అభినందనలు తెలిపారు.

## జీఈఈఎల్ మైండ్ వార్స్‌కు అపూర్వ స్పందన

హైదరాబాద్, మేజర్‌న్యూస్: విద్యార్థులకు విజ్ఞానాన్ని గేమి ప్లేయింగ్ చేసేందుకు జీఈఈఎల్ (జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్) హైదరాబాద్‌లో ప్రారంభించిన కార్యక్రమం మైండ్ వార్స్‌కు అపూర్వమైన స్పందన లభించింది. ఈసందర్భంగా ఆర్మీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫరీదా సుల్తానా మాట్లాడుతూ ఇలాంటి క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులు సరిగా అభ్యసించడంతో పాటుగా సరైన నిర్ణయాలు తీసుకునే మహోన్నత భావాన్ని పెంపొందించుకోగలరని అన్నారు. ఈ క్విజ్‌లు విస్తృత శ్రేణిలో బోధనాంశాలను కవర్ చేస్తాయన్నారు. తద్వారా విద్యార్థులు విస్తృతస్థాయిలో నేర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. జీఈఈఎల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఉమేష్ కెఆర్ బన్సాల్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల కమ్యూనిటీ నుంచి మైండ్‌వార్, తమ బృందం అపూర్వమైన స్పందనను అందుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు.



హైదరాబాద్, మేజర్ న్యూస్‌ఃకార్తీక మాసం చివరి ఘట్టమైన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంతో ఈ యొక్క కార్తీకమాసం యొక్క పూజలు సమాప్తం అయ్యాయి. ప్రేమ్ నగర్లోని శ్రీ మాత ఎల్లమ్మ శ్రీమాతా నల్ల పోచమ్మ ఆలయంలోని శివాలయం ప్రాంగణంలో పూజారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ యొక్క కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఆలే కమిటీ వారు నిర్వహించడం జరిగింది అనంతరం కళ్యాణ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం ప్రేమనగర్ బస్సులో ఉదయించడం జరిగింది ఈ కార్యక్రమంలో బస్సు కమిటీ అధ్యక్షులు దాసరి విశ్వనాథం చైర్మన్ ఎం. మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కే భగవాన్ దాస్, కోశాధికారి సుధీర్ కుమార్, గౌరవ సలహాదారులు టి వెంకటేష్, ఉపాధ్యక్షులు బి శ్రావణ్ కుమార్, . ప్రేమ్ రావు, కార్యవర్గ సభ్యులు మున్నాభాయ్, శ్రీకాంత్ ,మల్లేష్ పాల్గొన్నారు.

# దళితబంధు పథకం ద్వారా దళితుల్లో ఆత్మస్థైర్యం పెంచుతుంది



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్.. దళిత కుటుంబాలకు ఆసరాగా నిలిస్తు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ద్వార రాష్ట్రంలో ఉన్న దళితుల్లో ఆత్మస్తర్యం పెంపొందుతుందని పేర్కొన్నారు నగర టీఆర్ఎస్ అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్. డివిజన్‌కు చెందిన బిందుసాయికి దళితబంధు పథకం ద్వార ప్రభుత్వం మంజూరు చేసిన కారును మాగంటి గోపీనాథ్ బుదవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాగంటి

## డ్రైవర్ ఉద్యోగం నుండి సొంతకారు ఓనర్‌గా అభివృద్ధి చెందుతున్నారని హర్షం

గోపీనాథ్ మాట్లాడుతూ ఎంతో కాలంగా 10,12 వెయిలకు డ్రైవర్ ఉద్యోగం చేస్తు తమ కుటుంబ పోషన సాగిస్తున్న దళిత సోదరులు ఈ పథకం ద్వార నేడు సొంత కారుకు ఓనర్‌గా మారి 30 వెయిల రూపాయల వరకు ఆర్జించడం ఎంతో హర్షంచ దగ్గ విషయం అని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే తమ ఆశయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న ఇలాంటి పథకాలు ఏ రాష్ట్రంలో చూడబోమని తెలుపుతూ లబ్ది పొందుతున్న కుటుంబ సభ్యులు సద్వినియోగపరుచుకొని తమ జీవన విదానం పెంపొందే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , రాజు, సర్దార్, రాంచందర్, తరున్, ధారా సింగ్, రవి, యాదగిరి, సురేష్ తదితరుతు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టులో ఇతర బూత్‌ల పేర్లు వస్తే సహించేదిలేదు : కొల్లూరి పవన్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి నియోజక వర్గంలోని మల్లేపల్లి డివిజన్‌లో ఇతర డివిజన్లకు సంబంధించిన ఓటర్ల పేర్లు వస్తున్నాయని,గతంలోకూడ తాను సాక్ష్యాధారాలతో చూయించిన వీటిమీద ఏలాంటి చర్యలు తీసుకోకవడం ఎంతవరకు సమంజసమని,తిరిగి పాత పద్ధతినే అవలంభిస్తే తాను ఏమాత్రం ఊరుకునేదిలేదని బి.జె.పి.నాంపల్లి నియోజకవర్గం క న్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ మంగళవారం బల్దియా సర్కిల్-12 డి.ఎం.సి. అధికారితో నిర్వహించిన సమావేశంలో తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఇతర డివిజన్లలో నివసిస్తున్న ఓటర్ల పేర్లను మల్లేపల్లి డివిజన్‌లోని ఒటర్ లిస్టులో కనిపించడం మంచి పద్ధతికాదని,ఓటర్ లిస్టునుంచి అనర్హుల ఒటర్ల పేర్లను వెంటనే ఓటర్ లిస్టునుంచి తొలగించాలని



ఆయన డిమాండ్ చేశారు. ఏమాత్రం ఎన్నికల సంఘం నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే తాను ఊరుకోనని,ఈ విషయాన్ని నేరుగా కేంద్ర ఎన్నికల సంఘానికి,రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సర్కిల్ -12 సిబ్బంది పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలిపెట్టి పొలం పనులకు శ్రీకారంచుట్టిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పి. రాఘవేందర్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అన్నపూర్ణ రాష్ట్రంలో ఎంతో పేరుగడించిన తెలంగాణ రాష్ట్రంలో మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ భూమిలో ధాన్యంను పండించే పొలాల స్థలాలు నేడు నగర శివారు ప్రాంతాల్లో రియల్ ఏస్టేట్ వ్యాపారాలతో దర్శనమిస్తున్నాయి. నగర శివారు ప్రాంతాల్లో ఏక్కడ చూసిన అధునీక భవనాల సముదాయాలు దర్శనమిస్తున్నాయి. నాడు ఈ పొలం భూములు ధాన్యం పంటలతో కళకళలాడేవి,నేడు అధునీక భవనాలతో దర్శనమిస్తున్నాయి. అయితే ఓ వ్యవసాయ రైతు తనకు చెందిన పొలం స్థలాన్ని ఏమాత్రం రియల్ ఏస్టేట్ రియల్టర్లకు ఇవ్వకుండ,నేటికి ధాన్యం పండిస్తున్నాడు. ఆ రైతు తన కొడుకును సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగంలో చేర్పించినప్పటికి, వారసత్వంగా వస్తున్న వ్యవసాయ పనులను ఏమాత్రం వదిలిపెట్టకుండ ఉండేందుకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగాన్నిసైతం వదిలిపెట్టి,వ్యవసాయ పనుల్లో తల్లికి తోడుగా నిలిచేందుకు కన్న కొడుకు నడుంబిగించాడు. స్వయంగా కొడుకు నెత్తికి టవాలు చుట్టి,చడ్డితో బురదతో నిండిన పొలంలోకి దిగి ,నార్లు నాటి అసలైన వ్యవసాయ రైతుగా దర్శనం ఇచ్చాడు. రియల్ ఏస్టేట్ వ్యాపారం ఊపందుకున్న నేపథ్యంలో వ్యవసాయ భూములకు రేక్కలు వచ్చినప్పటికి,ఈ రైతు కుటుంబంమాత్రం తమ భూమిని ఏమాత్రం రియల్టర్లకు అమ్మకుండ,తమ వ్యవసాయ స్థలంలోనే కొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగాన్ని వదిలిపెట్టించి, కొడుకుల సహకారం తీసుకుని ధాన్యం పండిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగానికి స్వస్తి పలికి,వ్యవసాయం పనుల్లోకి దిగిన పి. రాఘవేందర్ నిజంగా వ్యవసాయ రైతు కుటుంబానికి ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల ఇలా ఉన్నాయి.....రంగారెడ్డి జిల్లా నార్సింగ్ సమీపంలోని మంచిరేవుల గ్రామంకు చెందిన పి. భారతిరెడ్డికి గ్రామంలో సర్వే నెం.220లో 2.29 ఏకరాల స్థలంలో గత కొన్ని సంవత్సరాలుగా పి. రాఘవేందర్‌రెడ్డి తల్లి భారతిరెడ్డితోకల్పి పంట పొలంలో వ్యవసాయం పండిస్తున్నారు. పి. భారతిరెడ్డికి కొడుకులు పి. రాఘవేందర్‌రెడ్డి, పి. రామ్‌కిరణ్‌రెడ్డిలు వ్యవసాయం పనుల్లో తల్లికి అసరాగా నిలిచి,తమవంతు వ్యవసాయ పనుల్లో లీనమయ్యారు. అయితే ఇటీవల ఇట్టి వ్యవసాయ స్థలంను తమకే అమ్మాలంటూ భారతిరెడ్డిని రియల్టర్లు తీవ్ర వత్తిడి తీసుకురావడ మేగాక,భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు రైతు కుటుంబీకులు వాపోయారు. వారసత్వంగా వచ్చిన వ్యవసాయం పనులను తాము ఏమాత్రం వదిలిపెట్టకుండ,సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసుకుంటామని,బిల్డర్ల బెదిరింపులకు ఏమాత్రం భయపడేదిలేదని వారు తేల్చి చెప్పారు. తాము వ్యవసాయాన్నే నమ్ముకుని తరతరాలుగా బ్రతుకు జీవనాన్ని కొనసాగిస్తున్నాం,తన ఇద్దరు కొడుకులతోకల్పి వ్యవసాయంనే కొనసాగిస్తాం,ఏవరి బెదిరింపులకు భయపడేదిలేదని రైతు కుటుంబీకులు పేర్కొంటున్నారు.

# బీజేపీ నాయకులు చంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు కె.పి. యాదవ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీజేపీ నాయకులు బండ చంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా తన నివాసంలో సహాయ ఫౌండేషన్ అధ్యక్షుడు కె.పి. యాదవ్ ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మోడీ పాలనలో సామాన్యుడి బతుకు భారంగా మరింది

## ఎమ్మెల్యే వివేకానంద్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ; మోడీ పాలనలో సామాన్యుడి బతుకు మరింత భారంగా మారిందని, మోడీ సర్కార్ దేశాన్ని పాలించడం కంటే వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న తమ వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చడం మీదనే ఎక్కువ శ్రద్ధ పెట్టిందని, పెరుగుతున్న ధరలను నియంత్రించే పనిని పక్కన పెట్టి దేశంలో ఎక్కడ ఏ ఎన్నిక జరిగినా తామే గెలవాలనే తలంపుతో అడ్డదారులు తొక్కడానికే అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ మాట్లాడుతూ మునుగోడు ఓటమిని బిజెపి జీర్ణించుకోలేకపోతోందని, మునుగోడు ఓటమి తర్వాత రోజూ దాడులు చేయిస్తు న్నారని తెలిపారు. రాజకీయ కక్షలో భాగంగానే తెలంగాణ నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇతర పార్టీలు అధికా రంలో ఉన్న రాష్ట్రాల నేతలపై దాడులు చేస్తున్నారని, బిజెపిలో చేరిన నేతలపై కేసులు మాఫీ చేస్తున్నారని అన్నారు. గతంలో అజిత్ పవార్ పై ఉన్న కేసులు 24 గంటల్లోపే మాఫీ చేశారని, బండి సంజయ్ బాధ్యతారాహిత్యంగా మాట్లా డుతున్నాడని అన్నారు. రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ పదవులను వదిలిపెట్టి రాజీలేని పోరాటం చేశారని, ఎమ్మెల్యేల కొనుగోలులతో సంబంధం లేదంటూనే విచారణ ఆపాలంటూ కోర్టుకు పోతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నీటిని అమ్మేస్తున్నారని అన్నారు. బిజెపి సమావేశాల్లో రాష్ట్ర భాగోగులపై చర్చి స్తారనుకున్నాం కానీ ప్రధాని ఇక్కడికి వచ్చి స్థాయికి దిగజారి మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు.

# వేగ నియంత్రణ తప్పనిసరి : ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 23): ప్రయాణ సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వేగ నియంత్రణ తప్పనిసరి అని ట్రైనీ డ్రైవర్స్‌కు జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హకీంపేట్ బస్ డీపో కార్యలయంలో టీఎస్ఆర్టీసీ రీఫ్రెసర్ శిక్షణ కార్యక్రం నిర్వహించారు. ట్రైనీ డ్రైవర్స్‌కు రోడ్ ప్రమాదాల నివారణపై అవగహన సదస్సు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన హజరై మాట్లాడారు... ట్రాఫిక్ నిబధనలపై ప్రతి ఒక్కరూ అవగహన పెంపొందించుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ఇతరులకు ఇబ్బందులుండవని తెలిపారు. అనతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో సబ్ ఇన్స్ పేక్టర్ డి మోహన్, డిపో అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్టకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య తండ్రి ఎత్తరి బుడ్డయ్య అంత్యక్రియల్లో బుధవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సోమేశ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రుద్ర అశోక్, వుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, కృాఎష్ణా గౌడ్, మక్సూద్ అలీ, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కార్పొరేటర్ శ్రీనివాసరావు



హైదర్ నగర్ మేజర్ న్యూస్, పరిసరాలు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరి చేరవని శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ రోడ్డు ఉన్న అంబీర్ చెరువులో ఎంటోమొలజీ సిబ్బందితో కలిసి డ్రోన్ యంత్రం సహాయంతో దోమల మందు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రభలుకుండ ముందస్తు నివారణ చర్యలుగా ఎంటమాలజీ సిబ్బంది తో డ్రోన్ యంత్రం సహాయం తో దోమల మందు పిచికారీ చేయించడం జరిగినది అని అన్నారు. మన ఇంటితో పాటు మన చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ జోనల్ ఆఫీసర్ లచ్చి రెడ్డి, సూపర్వైజర్ డి. నరసింహులు, మురళి, మధు వారి సిబ్బంది, కాలనీ వాసులు రాజుసాగర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలి : బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం శక్తి వంచనతో కృాఎషి చేయాలని బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజర్ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును బుధవారం నియోజకవర్గంలోని మూసాపేట డివిజన్ కు చెందిన బిజెపి నాయకులను బిజెపి అధ్యక్షులు పిట్ల మనోహర అధ్వర్యంలో కలిశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఏ పార్టీ ఎదగాలన్న కార్యకర్తలే ప్రధానమని కూకట్ పల్లి నియోజకవర్గం లో బిజెపి పార్టీ బలోపేతం చేయడానికి తమ వంతు కృాఎషి చేయాలన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాజేశ్వరరావును ని కలిసిన వారిలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఈ సాయి, మూసాపేట్ బిజెపి ఇంచార్జ్ జి. వినోద్, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి శేఖర్ గుప్తా, రాజు ,ప్రశాంత్ రెడ్డి , శ్రీనివాస్, కిషోర్, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్‌లో యూరో స్కూల్ కొత్త క్యాంపస్ ప్రారంభం



జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): భారతదేశంలో అతిపెద్ద పాఠశాలల్లో ఒకటైన యూరో స్కూల్ ప్రస్తుతం తన కొత్త క్యాంపస్ను కూకట్పల్లిలో ప్రారంభించింది. దీనికి సంబంధించిన ప్రకటన జూబ్లీహిల్స్ లో విడుదల చేసారు. దేశంలో ఇప్పటివరకు 6 ప్రధాన నగరాల్లో ఈ స్కూల్ కు 13 క్యాంపస్లు ఉన్నాయి. తాజాగా 14వ క్యాంపస్గా హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో మరో స్కూల్ ప్రారంభమైంది. కూకట్పల్లిలో 3.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్కూల్ క్యాంపస్లో క్యాంపస్లో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన తరగతి గదులు, క్రీడలు, వివిధ రకాల కళలు నేర్పించడానికి తగిన అత్యాధునిక సౌకర్యాలు, 600 మంది కూర్చునే సామర్థ్యమున్న ఆడిటోరియం, పూర్తిగా పిల్లలకి అనుకూలమైన, సురక్షితమైన ఆట స్థలాలు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ లాంటివి నేర్పించడానికి తగిన ల్యాబ్ ఇంకా ఇతర ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయి. కూకట్పల్లిలో ఇటీవలే ప్రారంభమైన ఈ స్కూల్ కొత్త క్యాంపస్ ప్రారంభంపై 12 స్కూల్స్, లైట్హౌస్ లెర్నింగ్ గ్రూప్ సీఈఓ, రాహుల్ దేశ్పాండే మాట్లాడుతూ హైదరాబాద్లో మా కొత్త క్యాంపస్ను ప్రారంభించడం గర్వంగా ఉంది. మా క్యాంపస్ 2,000 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా రూపొందించబడింది. ప్రీస్కూల్ నుండి గ్రేడ్ 12 వరకు ఉండి, సీబీఎస్ఇ బోర్డ్ కు అనుబంధంగా మా విద్యాసంస్థ నడుస్తోంది. 21వ శతాబ్దవు మార్పులకు అనుగుణంగా అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో, అనేక రకాలైన మౌలిక సదుపాయాలతో, విలువలు కలిగిన పాఠ్యాంశాల ద్వారా విద్యాబోధన చేస్తున్నాము. తల్లిదండ్రులు ఆలోచించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి అని పేర్కొన్నారు. రోబోటిక్స్, డ్యాన్స్, యోగాతో పాటుగా, యూరోస్కూల్ హైదరాబాద్ క్యాంపస్ ఆస్పైర్ ప్రోగ్రామ్ ను అందిస్తుంది. అంటే దేశంలో యూరో స్కూల్ లో చదువుకుంటున్న పిల్లలు వారికి ఆసక్తి ఉన్న ఆటల్లో కానీ, కళల్లో కానీ ప్రావీణ్యతను పొంది ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చుకునేందుకు దోహదం చేసే ఒక ప్రోగ్రామ్.

## ఫతేనగర్ శివాలయంలో కార్తీక మాస వైభవంగా అభిషేకాలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఫతేనగర్ గ్రామంలో అతి పురాతనమైన 400 ల సంవత్సరాల చారిత్రక శివాలయంలో గత నెల రోజులుగా కార్తీకమాస వైభవ పూర్వక అభిషేకాలు ఘనంగా జరిగాయి. బుధవారం ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. అనంతరం శివాలయంలో గత నెల రోజులుగా అభిషేకం నిర్వ హించిన పంతులకు (అప్పగర్లకు) నూతన వస్త్రములు స్వయంపాక అంద జేశారు. ఈ సందర్భంగా మండల సతీష్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసం అంటేనే శివుడికి అత్యంత ప్రీతికరమైన మాసమని అన్నారు. ఆ సదా శివుడిని భక్తితో నిష్టతో అర్చిస్తే సర్వ శుభాలు చేకూరుతాయన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి ఉంటే అరిష్టాలని పటాపంచలవుతాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఫతేనగర్ శివాలయం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ ఆర్కే రాజు పటేల్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడి పూజలో బీజేపీ సతీష్





జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): యూసఫ్ గూడా డివిజన్ వెంకటగిరి శ్రీ వీరఆంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడి పూజ లో అయ్యప్ప స్వామిలకు, భక్తులకు బీజేపీ సీనియర్ నాయకులు సతీష్ బడుగు కుటుంబ సభ్యులు స్వామి లకు అల్పా హారం అందిం చారు. అయ్యప్ప పూజలో ఆనందం ఉంటుందని, కుటుంబ సభ్యులతో సేవ చెయ్యడం ఆనందం గా ఉందని సతీష్ బడుగు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్స్ నాయకులు జ్ఞానేశ్వర్, పులిరామ్, చంద్ర మోహన్, సందీప్, కామేష్, గురు స్వామి, వేణు , సంతోష్, రామాంజనేయలు తదితరులు పాల్గొన్నారు.

## తెరావిస రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొనార్ దుర్గా ప్రసాద్



జవహర్ నగర్, మేజర్న్యూస్ (నవంబర్ 23): తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (తెరావిస) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ నగర్‌కు చెందిన మొనార్ దుర్గ ప్రసాద్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ మున్నా రాష్ట్ర కార్యలయంలో నూతనంగా నియమితులైన మొనార్ దుర్గ ప్రసాద్‌కు బుదవారం ఉదయం నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...దివ్యాంగుల హక్కులు, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఇప్పటికే దివ్యాంగుల పక్షాణ ఉంటు సమస్యల పరిష్కారానికి అనేక ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేసి సాదించుకున్నామని తెలి పారు. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ మున్నా, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



హైదర్ నగర్ మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో హిందు స్మశానవాటికలో జరుగుతున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్ ముఖద్వారం గేట్ నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కోటి యాభై లక్షల నిధులతో జరుగుతున్న స్మశాన వాటిక సుందరికరణ పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఆల్విన్ కాలనీ అభివృాఎద్ధి ద్యేయంగా తాను ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృాఎద్ధి పనులను చేపడుతున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఏఈ సుభాష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, మౌలానా, అర్వరవి, తదితరులు పాల్గొన్నారు.

## ఈసీఐఎల్‌లో అమావాస్య అన్న ప్రసాద వితరణ



కాప్రా,మేజర్ న్యూస్: వాసవి మిత్ర మండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ క్రాస్ రోడ్ లోని సాయి బాబా దేవాలయం వద్ద అమావాస్య అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్య క్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త,కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్త,నంగునురి అశోక్ గుప్త, చందా సంతోష్ గుప్త,చెన్న చక్రపాణి గుప్త,ఉప్పల శ్రీనివాస్ గుప్త,మిరియాల అరుణ్ గుప్త,బెల్దె భగవాన్ గుప్త,బల్లి శ్రీధర్ గుప్త,పెద్ది శ్రీనివాస్ గుప్త,తాటి శ్రీనివాస్ గుప్త,నీల కిషోర్ గుప్త, మిరియాల లక్ష్మీనారాయణ గుప్త,చంద్రగిరి తారకేశ్వర్ గుప్త,బెల్దె నాగరాజు గుప్త,ఊట్కూరి రమేష్ గుప్త,రాయల సంతోష్ గుప్త,నల్లా సతీష్ గుప్త,గట్టు చంద్రమౌళి గుప్తా,పొద్దుటూరి వెంకటేశ్వర్లు గుప్త,నాగేశ్వరరావు గుప్త,ఊట్కూరి రామారావు గుప్త,రాయకంటి ముత్యాలు గుప్తా, కృష్ణ గుప్త పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మహేందర్‌ను సన్మానించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు , తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజరి కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ మహేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేందర్ ను వడ్డేపల్లి రాజశేఖర్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో బిజెపిని కూకట్ పల్లి నియోజకవర్గం లో బిజెపిని బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. అదేవిధంగా కార్పొరేటర్ మహేందర్ వడ్డేపల్లి రాజేశ్వరరావుకి మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు డివిజన్లోని సీనియర్ నాయకులు అందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పిట్ల మనోహర్, డివిజన్ ఇంచార్జి గుణాల వినోద్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు తూమ్ శైలేష్ కుమార్, మల్లేష్ గౌడ్, డాకయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంగమ్మ, సద్గుణ రెడ్డి, బీజేవైఎం కూకట్పల్లి కన్వీనర్ సాయి ప్రసాద్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కిషోర్ కుమార్ నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై లైంగిక దాడులను అరికట్టాలని 27న నెక్లెస్‌రోడ్డులో వాక్‌థాన్




## - లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఫౌండర్ కౌముది నాగరాజు

హిమాయత్‌నగర్ (మేజర్ న్యూస్) పిల్లలపై లైంగిక దాడులు, అత్యాచారాలు, భౌతిక దాడులు అనేవి చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయని లెర్నింగ్ స్పేస్‌ఫౌండేషన్ ఫౌండర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కౌముది నాగరాజు అన్నారు. వీటిని అరికట్టేందుకు 'లెర్నింగ్ స్పేస్‌ఫౌండేషన్' డిగ్నిటీ డ్రైవ్, యంగిస్తాన్ ఫౌండేషన్‌లు సంయుక్తంగా గత ఏడు ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా విరివిగా అవగాహన సదస్సులు లాంటివి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 27న ఆదివారం నెక్లెస్‌రోడ్డులో వాక్‌థాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్ లో డిగ్నిటీ డ్రైవ్ ఫౌండర్ రెనెగ్రేస్ జయకుమార్ తదితరులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. అమాయకమైన పిల్లలపై తెలిసిన వారే మాయమాటలు చెబుతూ, వారిపై లైంగిక దాడికి పాల్పడుతున్నారని అన్నారు. ఈ విషయాలను ఇంట్లో చెప్పినా, కొందరు తల్లిదండ్రులు నమ్మడం లేదని అన్నారు. దీని కారణంగా లైంగిక దాడులకు గురైన పిల్లలు ఆ విషయాలను ఇంట్లో, స్నేహితులతో, టీచర్లతో చెప్పడానికి సైతం భయపడుతున్నారని అన్నారు. డిగ్నిటీ డ్రైవ్ ఫౌండర్ రెనెగ్రేస్ జయకుమార్ మాట్లాడుతూ ఇప్పటికే స్కూల్స్, కమ్యూనిటీస్‌లో అవగాహనా సదస్సులను నిర్వహించామని తెలిపారు. అందరితో మమేకం అవుతున్నామని అన్నారు. పిల్లలపై ఈ దాడులను అరికట్టాలంటే కేవలం అవగాహన ద్వారానే చేయగలమని అన్నారు. ఆదివారం ఉదయం 6.30 గం.లకు వాక్‌థాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వాక్‌థాన్‌ను ముఖ్య అతిథులుగా రాచకొండ కమిషనర్ మహేష్‌భగవత్, అడిషనల్ డిజిపి ఐఏఎస్, డెమెన్వింగ్ సేఫ్టీ డిఐజీ సుమతి, స్వాతి లక్రా, హరిచందన ఐ.ఎ.ఎస్., ఆర్.టి.సి. ఎం.డి. సజ్జనార్, ట్రాఫిక్ జాయింట్ సీపీ ఎ.వి. రంగనాథ్, టూరిజం మాజీ చైర్మన్ ఉప్పాల శ్రీనివాస్ గుప్తా, ఎన్సీఎస్పీ జనరల్ సెక్రెటరీ కృష్ణ ఎదుల, మా ఈఎన్టీ హాస్పిటల్ సిఎండి సునీత కుమార్, రూట్స్ కొలీజియం చైర్మన్ బి.పి. పడాల తదితరులు హాజరు అవుతున్నారని అన్నారు. ముందుగా ఇక్కడ అందరూ సమావేశమై పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులపై సమాజంలో ఎలా స్పందించాలి, పిల్లల నుంచి ఏ విధంగా ఆ విషయాలను రాబట్టాలి, లైంగిక దాడికి గురైన వారిని ఎలా మనం గుర్తించాలి, తల్లిదండ్రులుగా ఇంటా బయటా ఎలా మన పిల్లల్ని మెళకువలతో ముందుకు నడిపించాలనే అంశాలపై చర్చ ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రతినిధి సేవిత మల్లపల్లి పాల్గొన్నారు.

# భక్తి, శ్రద్ధల సాధనతో స్వామి అనుగ్రహం లభిస్తుంది

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భూతల శయనం ఆత్మ నిగ్రహాన్ని ఇస్తుంది. శీతల స్నానం శారీరక శక్తిని ప్రసాదిస్తుంది. సాత్విక భోజనం జీవక్రియలను క్రమబద్ధీకరిస్తుంది. మండల దీక్షలో నిత్యం శరణు ఘోషతో హరిహర పుత్రుణ్ని కీర్తిస్తారు. భక్తి పారవశ్యంలో తన్మయులవుతారు. నవవిధ భక్తి మార్గాల్లో శరణాగతి సత్వర ఫలదాయినిగా చెబుతారు. శరణాగతి వేడిన భక్తుల బాగోగులు స్వయంగా దేవుడే చూసుకుంటాడని విశ్వాసం. కాగా బుధవారం 16 వ డివిజన్ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, 17 వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ అధ్వర్యంలో బాచుపల్లి శివాలయం నందు శ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం 2023వ సంవత్సరం యొక్క నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో



కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళలకు ఇచ్చిన భూములను కబ్జా చేసిన వారిమీద అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కూకట్‌పల్లి మండలం శంషీగూడలోని ఎల్లమ్మ బండ గ్రామంలోగల సర్వే నెం.57కు చెందిన దళిల మహిళా మండలికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 224 ప్లాట్లను కేటాయించడం జరిగిందని,దళిత మహిళలకు కేటాయించిన స్థలాలను మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అనుచరులు,బంధువులుకల్సి ప్లాట్లను కబ్జా చేయడం జరిగిందని,ఇట్టి స్థలాలను కబ్జా చేసిన వారిమీద ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత మహిళా మండలి గౌరవ సలహాదారులు టి. రమణయ్య ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టి. రమణయ్య మాట్లాడుతూ దళితా మహిళా మండలికి కేటాయించిన దళిత మహిళల ప్లాట్లను కబ్జా చేసిన విషయాన్ని బాధితులు ప్రత్యేకంగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఎన్.వి. రమణ,హైకోర్టు జనరల్ జడ్జి గోవర్ధన్‌రెడ్డిలనుకల్సి వారికి విన్నవించడం జరిగిందని ఆయన చెప్పారు. సి.ఎం.కె.సి.ఆర్. ఆలోచన మేరకు ఇచ్చినటువంటి భూములను మరి దగాకోరులైన టువంటి భూకబ్జాదారులు పన్నాగం పన్ని దళితులకు ఇంతటి అవకాశం ఏంటి,దళితులపై దురుసుగా ప్రవర్తిస్తూ అమర్యాదగా చిన్నచూపు చూస్త వారిని కించపరిస్తూ మహిళలను చూడకుండా మారణాయుధాలతో వారి అనుచరులు బెదిరింపులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. దళిత మహిళాలకు సంబంధించిన స్థలాలను కబ్జా చేసిన భూకబ్జాదారులమీద వెంటనే అట్రాసిటీ కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గోవులకు పశుగ్రాసంను వేసిన బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అమావాస్యను పురస్కరిం చుకుని బుధవారం గౌలిగూడ ఇమ్లీబన్‌లోగల గోశాలలో బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు సేనా ప్రతినిధులతోకల్సి గోవులకు గడ్డిని తినిపించి పూజించారు. అనంతరం ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో గోసేవకన్న గొప్పది ఏ సేవలేదని,ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా అమావాస్య రోజుతోపాటు,ప్రతినిత్యం గోవులకు పశు గ్రాసాన్ని తినిపిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన చెప్పారు. కేవలం వంద రూపాయలలోపు డబ్బులతో గడ్డిని కొనుగోలుచేసి,గోవులకు తినిపిస్తే ఎంతో పుణ్యాన్ని సంపాదించవచ్చన్నారు. గోవధ



నిర్మూల నకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వరి శర్మ,సూర్య శుక్లా,శ్రీనివాస్,రాజేందర్ ముదిరాజ్,అరుణ్ సింగ్,అనిరుద్ అగర్వాల్,శక్తిసింగ్,అశిష్ వాగ్మారే, రాహుల్,రాధేశ్యామ్ తదితరులు పాల్గొని గోవులకు గడ్డిని తినిపించారు.

# పుకార్లు పుట్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

## - సిటీ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) ఎ.వి. రంగనాథ్

సిటీ క్రైం (మేజర్ న్యూస్) ట్రాఫిక్ జరిమానాలపై వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం హెచ్చరించారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) ఎ.వి. రంగనాథ్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఉల్లంఘనలకు వ్యతిరేకంగా అన్ని జరిమానాలు 2011 ఆగస్టు 8 నాటి జివో. ఎం.ఎస్. నెం. 108 ప్రకారం, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జారీ చేయబడినవి, కొత్తగా విధించిన జరిమానాలు కాదని అన్నారు. ట్రిపుల్ రౌడింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌పై హైదరాబాద్‌ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్‌చేపట్టారని తెలిపారు. కిందివి ప్రస్తుత, పాత జరిమానాలు టూ-వీలర్ ట్రిపుల్ రైడింగ్ కొత్త రూ. 1200 (పాత రూ. 1200), రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేసినందుకు జరిమానాలు టూ-వీలర్ రూ. 200 (రూ. 1100), త్రీ వీలర్ రూ 200 (రూ. 1100), ఫోర్ వీలర్ రూ. 700 (రూ 1100), రెండవసారి రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే జరిమానాలు టూ వీలర్ రూ. 700 (రూ 1100), త్రీ వీలర్ రూ. 700 (1100), ఫోర్‌వీలర్ రూ. 1700 (1100).

### మాస శివరాత్రి సందర్భంగా...

# మధురానగర్ నాగలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు

## -పెద్ద ఎత్తున హాజరైన భక్తులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లోని నాగలక్ష్మి గణపతి సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహా లింగార్చన, శివపార్వతుల అర్చన, ఆరాధన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అల్పాహారం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధాన అర్చకులు పురాణం సతీష్ శర్మ, భక్తులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నాం



సోమజిగూడా, మేజర్‌న్యూస్ : వ్యక్తి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుళ్లకు సన్మానం.... సోమజిగూడా/మేజర్ న్యూస్:2 ఆపదలో ఉన్న ఒక వ్యక్తి ని సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన బోలా శంకర్ , సాయి కానిస్టేబుళ్ళ ను అభినందించిన బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు. ఇద్దరు కానిస్టేబుళ్లకు 1000 రూపాయల రివార్డు తో పాటు శాలువా తో సత్కరించారు. ఇక ముందు కూడా మరింత మంచి సేవలు అందించి ప్రజలు తమపై ఉన్న నమ్మకం ను పెంచుకోవడానికి కృాఎషి చేయాలని వారికి సూచించారు.

# కొయ్యలగూడెం ప్రజలు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మునుగోడులో ప్రజలు అభివృాఎద్ధికి, ఆత్మ గౌర వానికి పట్టం కట్టారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉండే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని మునుగోడు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కొయ్యలగూడెం ప్రజలు కృాఎతజ్ఞతలు తెలిపారు. బుధవారం మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామ ప్రజలు మేడ్చల్ జిల్లా బీఆ ర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శంభీపూర్ లోని కార్యా ల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో ఇంచా ర్జ్ గా వ్యవహరించినందుకు కృాఎతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ సంద ర్భం గా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపఎన్నికలో మునుగోడు ప్రజలకు ఇచ్చిన హామీ ల అమలుకు కార్యాచరణ మొదలు పెట్టారాని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని, టీ ఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దళితవాడలో అభివృద్ధి

## కూకట్‌పల్లి దళిత వాడల్లో పీజేఆర్ అభివృద్ధి చిహ్నాలు చెరగని ముద్ర - డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దళితవాడలో అభివృఎద్ధి జరిగిందని కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులు డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. దళిత వాడలో దళిత కాంగ్రెస్ దళిత వాడలో నిద్ర, కార్యక్రమం సందర్భంగా మంగళవారం రాత్ర బాలానగర్ లోని దామోదరం సంజీవయ్య కాలనీలో టీపీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు పత్తికుమార్, కూకట్ పల్లి దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాత్ర నిద్ర చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దళిత బంధు అందరికి చెందాలని దళితుల సమస్యలు తెలుసుకోవాలని దళితవా డలోనే రాత్ర నిద్రించడం జరిగిందన్నారు. దేశంలో గాని, రాష్ట్రంలో గాని ఏ దళిత వాడకి వెళ్లిన ఈ రోజుకి కూడా దళిత వాడలో ఉన్న ఇందిరమ్మ గృఎహాలే నిదర్శనం అన్నారు. భవిష్యత్ అవసరాన్ని దృఎష్టిలో పెట్టుకొని అనేక దళిత వాడల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన పక్కా భవనాలు, సామాజిక భవనాలు ఇప్పటికీ అలాగే ఉన్నాయని అన్నారు. నిన్న రాత్ర దళిత వాడలో నిద్రించిన సత్యం శ్రీరంగం వాటిని పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వంలో పీజేఆర్ చేసిన అభివృఎద్ధిని, పీజేఆర్ హయాంలో వచ్చిన అభివృఎద్ధి పథకాలని, ఇందిరమ్మ ఇళ్ళని అక్కడ ఉన్న స్థానికులతో వాటిని కలిసి చర్చించి గుర్తు చేసుకోవటం జరిగిందని సత్యం శ్రీరంగం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, మట్టే ప్రసన్న కుమార్, మేకల రమేష్, ముఖేందర్, మహేందర్, గజానంద్ శేఖర్, హేమంత్, బాల నర్సింహా, మదారి శ్రీనివాస్, యాదగిరి, భరత్, పెద్ద ఎత్తున స్థానిక దళిత కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# యువరక్తం ద్వారానే బిజెపి బలోపేతం

## బిజెపి రాష్ట్ర నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, దేశ భవిష్యత్తును మార్చే సత్తా యువతకే ఉందని యువరక్తం బిజెపికి రావడం వల్ల పార్టీ మరింత బలోపేతం కానుందని రాష్ట్ర బిజెపి మాజీ కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు పేర్కొన్నారు. బుధవారం బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్య ప్రకాష్ రావు ని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు , తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజర్ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆయన నివాసం వద్దకు వెళ్లి శాలువాతో సత్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ కూకట్ పల్లిలో రాజకీయ చరిత్ర కలిగిన దివంగత నేత వడ్డేపల్లి నర్సింగరావు తనయుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు బిజెపి లోకి రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాజేశ్వరరావు రాకతో కూకట్ పల్లిలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కానుందని స్పష్టం చేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో బిజెపి సీనియర్ నాయకులను కార్యకర్తలను కలువుకొని పార్టీ పటిష్టత కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి కుమార్, జిల్లా ఓబీసీ అధికార ప్రతినిధి మహేష్ చారి, బిజెపి నాయకులు అనంత నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు బిజెపి పార్టీ అండగా ఉంటుంది : సురభి రవీందర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జె ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ ఇళ్లల్లో అధికార పార్టీ నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయని ఆల్విన్ కాలనీ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సురభి రవీందర్ రావు అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జె ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ ఇండ్లలో జరుగుతున్న అక్రమాలపై బిజెపి సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ రవీందర్ రావు , బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ బ్లాక్ లలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు అన్యాయంగా, దౌర్జన్యంగా కొత్తగా వేరే వాళ్ళ పేరు మీద డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. అక్రమార్కులు డాక్యుమెంట్లను తయారుచేయించి ఉన్న వాళ్ళను బయటికి వెళ్ళమని చెప్పడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ ఇండ్లలో అధికార పార్టీ నాయకుల పెత్తనం ఎందని ప్రశ్నించారు. నిరుపేద ప్రజలందరికి బిజెపి అండగా ఉంటుంది అన్నారు. జేఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ ఇండ్లలో ఒక మాఫియాముఠా రాజ్యమేలుతుందన్నారు. ఇలాంటి వారిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరలో కలెక్టర్ ,విజిలెన్స్ అధికారులకు, సైబరాబాద్ సిపి దృఎష్టికి తీసుకెళ్ళి అక్రమార్కుల భరతం పడతాం అన్నారు. అసలైన లబ్ది దారులకు చెందకుండా చేస్తున్నారు. కనీసం నిరుపేద కుటుంబాలకైన ఇవ్వకుండా ఒక్కొక్క లీడర్ పది పది ఇండ్లను కబ్జాలు చేసి అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ స్థలం కబ్జాలు చేసి అక్రమ ఇండ్లను కట్టు కుంటున్నారు . ఈ అక్రమార్కులపై తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోఒత్తిడి తీసుకొస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్, రాజు, రమేష్, శివాజీ, రామకృఎష్ణ, కవిత, అనిత, సంతోష్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## సౌండ్ యాజ్ ఫ్రీడమ్ డైలాగ్‌ను సమర్పించిన అల్కెమిక్ సోనిక్ ఎన్విరాన్మెంట్ ఫౌండర్ సత్య హిందుజా

జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): బహుముఖ కళాకారుడు, స్పేషియల్ సౌండ్ ఎన్విరాన్మెంట్ కంపోజర్, ఆల్కెమిక్ సోనిక్ ఎన్విరాన్మెంట్ (ఏఎస్ఈ) వ్యవస్థాపకులు సత్య హిందుజా, శబ్దాన్ని ఓ మాధ్యమంగా వినియోగించి మానసిక స్వేచ్ఛ, ఆరోగ్యానికి మార్గాలను సృఎష్టించడంపై చర్చను నిర్వహించబోతున్నారు. ఆమె సెంటర్ ఫర్ న్యూరోఎకౌస్టిక్ రీసెర్చ్ ఫౌండర్ డైరెక్టర్, బ్రెయిన్వేవ్ నిపుణులు, కంపోజర్, విద్యావేత్త, రచయిత ఫ్లూటిస్ట్ డాక్టర్ జెఫ్రీ థాంప్సన్, బ్రిటీష్ వాయిస్ టీచర్ ఫ్యామిలీ కాన్స్టెల్లేషన్స్ థెరపిస్ట్ జిల్ ప్యర్సీలతో నవంబర్ 24, 2022న చర్చించనున్నారు .

ఈ అనుభవాలకు సంబంధించి తన ఉద్దేశ్యాన్ని సత్య వివరిస్తూ భావోద్వేగాల పరంగా, ఊహాత్మకంగా లోతైన శ్రవణ అనుభవాలను శోధిస్తున్నప్పుడు ఈ సౌండ్ ఆఫ్ ఫ్రీడమ్ మనకు తగిన పరిష్కారాలను కనుగొనడంలో అవసరమైన దృఎక్పథం, అవగాహన వైపు నడిపిస్తుంది. మన వాతావరణం కోసం తగిన పరిష్కారాలను రూపొందించడంతో పాటుగా మానసిక ఆరోగ్యం, స్వేచ్ఛ, సంక్షేమం కోసం తగిన ప్రాంగణాన్ని సృఎష్టించడానికి బహుళ మార్గాలనూ తెరుస్తుంది అని అన్నారు. ప్రపంచవ్యాప్తగా ప్రజల కోసం మరింత అనుకూలమైన పర్యావరణాన్మి తీర్చిదిద్దడంలో శబ్దం అత్యంత కీలక పాత్ర పోషించేందుకు అనువుగా ఉన్న మార్గాలను సత్య ప్రస్తుతం అన్వేషిస్తున్నారు. ఆమె తన కళ, సామర్థ్యం ద్వారా అనేక విభాగాలు మరియు కళారూపాలను అంతర్జాతీయ వేదికలపైకి తీసుకురావడం ద్వారా అంతర్గత చికిత్స మొదలు బాహ్య సమృఎద్ధి వరకూ ప్రతి దానికీ లోతైన శ్రవణం కీలకం అని పదే పదే చెబుతున్నారు. ఏఎస్ఈతో, మల్టీ సెన్సోరియల్ సైట్ స్పెసిఫిక్ స్పాటియల్ సౌండ్ అనుభవాలను సత్య క్యూరేట్ చేయడంతో పాటుగా శబ్దంలోనే ఆలోచించమని శ్రోతలను ప్రోత్సహిస్తున్నారు. మన రణగొణ ధ్వనుల నగర వాతావరణంలో మన శ్రవణ జ్ఞానాన్ని ఉత్తేజపరిచేందుకు, ఆమె కంపోజిషన్లు శ్లోకాలు, గాత్రం , ఫీల్డ్ రికార్డింగ్లు, విభిన్నమైన సాధనాలను ఉపయోగిస్తాయి. సత్య చెబుతున్నట్లుగా ఒక ఉన్నతమైన సామూహిక సుప్త చేతనను ప్రేరేపించడానికి సైన్స్, కళలను ఏఎస్ఈ మిళితం చేస్తుంది. ఈ మిషన్ యొక్క అత్యంత శక్తివంతమైన వ్యక్తీకరణ మే 2021లో జరిగింది. అప్పుడు ఏఎస్ఈ, దీపక్ చోప్రా ఫౌండేషన్తో నెవర్ ఎలోన్ గ్లోబల్ మెంటల్ హెల్త్ సదస్సులో భాగంగా భాగస్వామ్యం చేసుకుంది. ఈ సదస్సు కోసం సత్య ప్రత్యేకంగా మూడు గంటల స్పాట్ లైట్ ఇండియా సెగ్మెంట్ను నిర్వహించారు. మైండ్‌బాడీ మెడిసన్ పై చర్చను ఇది నిర్వహించడంతో పాటుగా దేశం యొక్క మానసిక శ్రేయస్సు కోసం స్థిరమైన పర్యావరణ వ్యవస్థలను నిర్మించింది.

## నోవాటెల్ హైదరాబాద్ విమానాశ్రయంలో కేక్ మిక్సింగ్



జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): హాలిడే సీజన్ దగ్గరలోనే ఉంది, పండుగ స్ఫూర్తి మనపై ఉంది. ఈ గత వారాంతంలో, నోవాటెల్ హైదరాబాద్ విమానాశ్రయం తన ఉద్యోగులు, అంతర్గత అతిథుల కోసం కేక్ మిక్సింగ్ సెషన్తో హాలిడే సీజన్ను స్వాగతించింది. కేక్ మిక్సింగ్ అనేది హాలిడే సీజన్ ప్రారంభంలో జరిగే పురాతన సంప్రదాయం. కిలోల కొద్దీ ఎండు పండ్లు, గింజలు, ధాన్యాలు, మసాలా దినుసులను కలపడం చాలా కాలంగా ఆచారం. ఈ కలయిక కొన్ని రోజుల పాటు వివిధ ఆల్కహాలిక్ మిశ్రమాల రుచులు, సువాసనలను నానబెట్టడానికి అనుమతించబడుతుంది. చివరగా, ఇది కేక్ మిక్స్ను జోడించబడే భాగాలుగా విభజించబడింది, ఇది క్రిస్మస్ ఫ్రూట్ కేక్లను ఉత్పత్తి చేయడానికి ఉపయోగించబడుతుంది. ప్రతిభావంతులైన జట్టుకు వారి ప్రశంసలను చూపించడానికి వారిని పండుగ ఉత్సాహంలోకి తీసుకురావడానికి ప్రయత్నంగా, నోవాటెల్ హైదరాబాద్ విమానాశ్రయం కేక్ మిక్సింగ్ యొక్క ఆహ్లాదకరమైన సాయంత్రం నిర్వహించింది. జట్టు వార్షిక వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు సెలవుల సీజన్ను అన్ని విషయాలతో ఉత్తేజపరిచారు. వేడుక తర్వాత ఆరుబయట హాయ్-టీ, మరియు ఆస్తి వద్ద ఇంట్లో అతిథులు కూడా సరదాగా చేరారు!

## బస్తీ దవాఖానాలో కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బస్తీ దవాఖానాలో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ మాధవరం కాంతారావు అన్నారు. కూకట్ పల్లి భాజాపా కార్యాలయం బుధవారం ఓమ్ని ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రాంత ప్రజల ఆరోగ్యం దృఎష్ట్యా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనుభవజ్ఞులైన వైద్యుల సలహాల మేరకే ప్రతిఒక్కరూ ఈ శిబిరంలో తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవ్వచ్చని తెలిపారు. కేసిఆర్ కిట్ పేరుతో గర్భిణీ స్త్రీలకు ఇస్తున్న పథకంలో కేంద్రం వాటాను ప్రజలు తెలియకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక విద్యా వైద్యం ఉచితంగా అందిస్తామని అన్నారు. ప్రజలు మార్పును ఆశిస్తున్నారని, ఆ మార్పు కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సూర్య రావు, సూర్యప్రకాష్ , పవన్ గారు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, నాగరాజు, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ అక్టోబర్‌లో 18,857 మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్లను నమోదు చేసిన ప్రెప్ఇన్స్

జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్); ప్రెప్ఇన్స్ట ప్లేస్మెంట్ ప్రిపరేషన్ కోసం భారతదేశంలోనే నంబర్ 1 అత్యధికంగా సందర్శించే వెబ్సైట్ పెరుగుతున్న ఈడిటెక్ బ్రాండ్, అక్టోబర్ 2022లో 18857 మంది విద్యార్థులతో ఆకాశాన్నంటుతున్న ప్లేస్మెంట్ రికార్డ్ను ప్రదర్శిస్తుంది. 475 కంపెనీలు ప్రెప్ఇన్స్ట ప్రైమ్ విద్యార్థులను నియమించుకున్నాయి, ఇందులో అత్యధిక ప్యాకేజీ ఏడాదికి 47 లక్షల. ప్లేస్మెంట్లలో ప్రెప్ఇన్స్ట చేసిన రికార్డులతో పాటు, ఈ నెల సగటు ప్యాకేజీ ఏడాదికి 7.2 లక్షల తో మైలురాయి ప్యాకేజీలను కూడా తీసుకువచ్చింది. భారతదేశంలోని ఇతర ఎడ్-టెక్ ప్లేయర్ల కోసం బెంచ్మార్క్ను సెట్ చేయడం, వారి టాప్ ప్లేస్మెంట్ టైటిల్కు అనుగుణంగా జీవించడం, ప్రెప్ఇన్స్ట యొక్క అక్టోబర్ 2022 ప్లేస్మెంట్ వారి విద్యార్థులకు లాభదాయకమైన కెరీర్ అవకాశాలను అందించడం ద్వారా భారీ విజయాన్ని సాధించింది. సెప్టెంబర్ 2022 కోసం ప్రెప్ఇన్స్ట యొక్క ప్లేస్మెంట్ ఆఫర్లు 70% గణనీయంగా పెరిగాయి. 5873 కంటే ఎక్కువ ప్రేపిన్స్తా విద్యార్థులను టిసిఎస్, శాప్, విప్రో, కాగ్నిజెంట్, కాప్ జెమినీ వంటి కంపెనీలు విజయవంతంగా నియమించుకున్న తర్వాత ఈ ప్రకటన వెలువడింది. అక్టోబర్ ప్లేస్మెంట్ల కోసం టిసిఎస్ సుమారు 70% ఆఫర్ లెటర్లను ప్రెప్ఇన్స్ట విద్యార్థులకు పంపిణీ చేసింది. ఇన్ఫోసిస్ , కాగ్నిజెంట్ , ఎక్సెంచర్ ఇతర సేవా-ఆధారిత కంపెనీలు తమ ఆన్-క్యాంపస్ రికట్మెంట్ డ్రైవ్ల కోసం ఆఫర్ లెటర్లను పంపిణీ చేశాయి. అతి త్వరలో తమ ఆఫ్-క్యాంపస్ డ్రైవ్లను ప్రారంభించాలని భావిస్తున్నారు. ప్లేస్మెంట్ సీజన్ చాలా విజయవంతమైందని, మేము దాదాపు అన్ని పారామితులపై ఇప్పటివరకు అత్యధిక రికార్డులను నెలకొల్పాము అని ప్రెప్ఇన్స్ట సహ వ్యవస్థాపకుడు, సీఎంఓ మనీష్ అగర్వాల్ అన్నారు. ఇది లోతైన పరిశ్రమ కనెక్షన్లను అభివృఎద్ధి చేయడం, తద్వారా పరిశ్రమ అవసరాలతో సమకాలీకరించే నైపుణ్యాలను పొందడంలో మా విద్యార్థులకు సహాయం చేయడంపై మేము ఫలితం సాధించాం. విద్యార్థులు తమ కలల ఉద్యోగాన్ని కనుగొనడానికి రోడ్మ్యాప్ను అభివృఎద్ధి చేయడానికి అవసరమైన అన్ని అవసరాలను కవర్ చేశారని నిర్ధారించినందుకు మొత్తం ప్రెప్ఇన్స్ట బృఎందాన్ని నేను అభినందించాలనుకుంటున్నానని పేర్కొన్నారు.

# రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ , మేజర్ న్యూస్... ఎర్రగడ్డ మేయిన్ రోడ్డు నుండి కల్పతరువు, జనప్రియ అపార్ట్మెంట్స్ వరకు జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాంగటి గోపీనాథ్ బుదవరాం పరిశీలించారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ , జలమండలి, ట్రాఫిక్ పోలీస్ శాఖ అధికారులతో కలిసి పర్యటించిన మాగంటి గోపీనాథ్ రోడ్డు నిర్మాణం అనంతరం ఉత్పన్నం అయ్యే డ్రైనేజి, త్రాగునీరు , ట్రాఫిక్ తదితర సమస్యలపై సంబంధిత శాఖ అధికారులతో చర్చించారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులతో మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంతో పాటు రోడ్డు నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ 19 జీహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్ రమేష్ , టౌన్ ప్లానింగ్ ఏసీపి శ్రీనివాస్, ఈఈ రాజ్‌కుమార్, జలమండలి శాఖ డిజిఎం వాహెబ్, సనత్‌నగర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నరహరి, వాటర్ వర్క్స్ మేనేజర్



శ్రీనివాస్, పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , కల్పతరువు రెసిడెన్సీ కమిటీ చైర్మెన్ హనుమంతు నాయుడు, బృందావన్ అపార్ట్మెంట్స్ నాయకుడు విజయ్ ఆనంద్, జనప్రియ అపార్ట్మెంట్స్ అధ్యక్ష్యులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గాయాల పాలైన ఎస్ఎఫ్ఏను పరామర్శించిన మేయర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) :జూబ్లీహిల్స్ సర్కిల్ లో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేయుచున్న శ్రీకాంత్ విధులు నిర్వహిస్తున్న సందర్భంగా ద్విచక్ర వాహనం పై వెళుతుండగా కుక్క అడ్డమరాక తో యస్ ఎఫ్ ఏ ద్విచక్ర వాహనం పై నుండి క్రింది పడి తీవ్ర గాయాల కావడం తో వెంటనే ప్రవేటు హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు సమాచారం తెలిసిన వెంటనే మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి హాస్పిటల్ కు వెళ్లి శ్రీకాంత్ ను పరామర్శిoచారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ లను అడిగి శ్రీకాంత్ ఆరోగ్య పరిస్తితి నీ అరా తీశారు మెరుగైన చికిత్స అందించాలి మేయర్ డాక్టర్లను కోరారు.

# కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన ధ్యేయం



హైదర్ నగర్ మెజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్లో అన్ని కాలనీలో, బస్తీలలో ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని స్తానిక కార్పోరేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జల వాయు విహార్ కాలనీ లో జలమండలి అదికారులతో కలసి సీవరేజ్ లైన్ బక్కెట్ క్లీనింగ్ పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జలవాయు విహార్ కాలనీ వాసులు వర్షాలు పడుతున్నప్పుడు కాలనీ లో వర్షపు నీరు , డ్రైనేజ్ నీరు కలసి కాలనీ లో పొంగి పోతూ కాలనీ వారి ఇబ్బంది పడుతున్నారు. శాసనసభ్యులు ప్రభుత్వ విప్, ఆరేకపూడి గాంధీ తో కలసి అధికారులతో చర్చించి బక్కెట్ క్లీనింగ్ ను జలమండలి ద్వారా ఏర్పాటు చేయించి, పనులను ప్రారంభించమన్నారు. హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేస్తానని, డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి నా వంతు శాయ శక్తుల కృాఎషి చేస్తానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రశాంతి, సూపర్వైజర్ నరేంద్ర, కాలనీ వాసులు సుబ్బయ్య, తేజోరాం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు

### మేయర్ నీలా గోపాల్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ; ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం 19 వ డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ తో కలిసి 19 వ డివిజన్ వివిధ కాలనీల వాసులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. వారి కాలనీలలో డ్రైనేజీలు, త్రాగునీరూ, పలు సమస్యలను పరిష్కరించలని వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మేయర్ స్పందించి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అభివృాఎద్ధిలో అన్ని డివిజన్లు బస్తీలు కాలనీలకు సమాన ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. ప్రజలు ఎదుర్కోంటున్న డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ప్రతీ కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 19 వ డివిజన్ అద్యక్షులు కోలన్ సత్తి రెడ్డి, స్థానిక కాలనీల వాసులు కామేట నారాయణ, కామేట జీతయ్య, కర్రే అశోక్, రాజేందప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా డివిజన్‌లో సమస్యలను పరిష్కరిస్తున్నాం

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.బుధవారం ఆయన డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని సమస్యలను తన దృాఎష్టికి తెస్తే అధికారుల దృాఎష్టికి తీసుకెల్లి పరిష్కరిస్తానని అన్నారు.అదేవిదంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,రోడ్ల పైన చెత్త వేయకూడదు అంటూ జిహెచ్ఎంసి నుంచి వచ్చే స్వచ్ఛ ఆటోలోనే వేయాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సున్నపు విజయ్, సందయ్యనగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్ లింగయత్, ఎం.రవి, కృాఎష్ణ, మహేష్ రాపన్, అలీం, సున్నపు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సేవా రత్న,సేవా భూషణ్ డా. ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) ఆధ్వర్యంలో మంగళవారం జింఖానా మైదానంలో 8వ క్రికెట్ చంద్రశేఖర్ మెమోరియల్ నాకౌట్ టోర్నమెంట్ మ్యాచ్ మంగళవారంనుంచి ప్రారంభం అయింది. ఈ సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు,ప్రాథమిక సభ్యులతో మిగలిని 12 టీమ్ ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ రోజు సాయంత్రం 26 టీమ్‌ల మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో 12 టీమ్‌లు మధ్య క్వార్టర్ ఫైనల్ డ్రాను నిర్వహించబడుతుందని జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ తెలిపారు.

# కొండాపూర్ డివిజన్‌లో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

## కార్పొరేటర్ హమీద్ పటేల్



కొండావూర్,మేజర్ న్యూస్ : కొండావూర్ డివిజన్ లో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత నిస్తూ, అన్ని రకాలుగా అభివృాఎద్ధి చేస్తున్నామని కొండావూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని మాదాపూర్ కుమ్మరి బస్తీలో రూ. 23 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న అందర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి పర్యవేక్షించారు. అనంతరం స్థానిక నాయకులతో కలసి పాదయాత్ర చేసి ప్రజలను కలసి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ సహకారంతో కొండావూర్ డివిజన్ లో ఎన్నో అభివృాఎద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ప్రజలకు అవసరం అయిన రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులపై దృాఎష్టి సారించి పనులు చేబడుతున్నామని అన్నారు కార్పొరేటర్ హమీద్ పటేల్ . ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు బద్దం శాస్త్రి యాదవ్, మల్లెల శ్రవణ్ యాదవ్, మల్లెల రాజు యాదవ్, కుమ్మరి సిల్వర్ శ్రీనివాస్, సిల్వర్ సంధ్య, మల్లెల పవన్ యాదవ్, వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, వాటర్ వర్క్స్ టెక్నికల్ ఆఫీసర్ నాయుడు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ పైప్‌లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

## అభివృద్ధి , సంక్షేమమే మా ఎజెండా : మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ , మేజర్ న్యూస్.. యేండ్ల నాటి పైప్‌లైన్ కారణంగా ఉత్పన్నం అవుతున్న సివరేజ్, నీటి సమస్యల పరిష్కారానికి నియోజకవర్గం పరిధిలోని ప్రతీ బస్తీలలో కొత్తపైప్ లైన్ ఏర్పాటు పనులు చేపడుతున్నామని తెలిపారు నగర టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్. ఎర్రగడ్డ డివిజన్ నటరాజ్‌నగర్‌లో ఎదురవుతున్న నీటి సమస్యల పరిష్కారం మేరకు 11 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వం చేపడు తున్న కొత్తపైప్ లైన్ ఏర్పాటు పనులకు మాగంటి గోపీనాథ్ బుదవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నటరాజ్‌నగర్‌లోని పలు వీధులలో నిటి సమస్య తీవ్రంగా ఉం దని స్థానిక నాయకులు ఇచ్చిన సమాచారం మేరకు ప్రజల సమస్యలు పరిష్కరించాలన్న తలంపుతో కొత్త పైప్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామని



తెలిపారు. ప్రజల సంక్షే మం, రాష్ట్ర అభివృద్ధే టీఆర్ఎస్ పార్టీ ఎజండగా చేసుకొని పలు పథకాల ను అమలుపరుస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరే టర్ ఫాహీన్ బేగం, వాటర్ వర్క్స్ డిజీఎం వాహబ్ , మేనేజర్ శ్రీనివాస్, పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు సంజీవ, ప్రదాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అరిగెల రఘునాథ్ బాబు జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు అరిగెల రఘునాథ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదరణ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు సేవలు అందిస్తున్న అరిగెల రఘు నాథ్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బంధుమిత్రులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అరిగెల రఘునాథ్ బాబు జన్మదినోత్సవ సందర్భంగా పలువురు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యుల మధ్య ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా అరిగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ తన జన్మదినోత్సవ సందర్భంగా ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు నిస్వార్థంగా సేవలు అందించినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎంత సంపాదించింది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో నిరుపేదలకు ఏ విధంగా సేవ చేస్తున్నాం సమాజ అభివృాఎద్ధికి మనం చేస్తున్న కృాఎషి ఏ విధంగా ఉన్నదని ప్రతి ఒక్కరు భావిస్తే సమాజం ఎంతో పురోభివృాఎద్ధి చెందుతుందన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, దళిత సంఘం ప్రతినిధులు మేకల మైఖేల్, రాము, నారాయణ, ఎడ్ల సత్యనారాయణ, ప్రముఖ సంఘ సేవకులు విద్యాసాగర్, ప్రముఖ మిమిక్రీ కళాకారులు పేరడీ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్‌లోన్ మేళా ఆఫర్లు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ ఈ నెల 15 నుండి డిసెంబర్ 31 వరకు కస్టమర్లందరికి గోల్డ్‌లోన్ మేళాతో ఆఫర్లను ప్రకటించింది. "గోల్డ్ లోన్ మేళా బంపర్ ధమాకా" తో గోల్డ్ లోన్‌పై ఆఫర్లను ప్రారంభించినట్లు కంపెనీ తెలిపింది. దేశ వ్యాప్తంగా 2400కు పైగా బ్రాంచ్‌లలో ఈ ఆఫర్లను అందిస్తోందని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్స్ బిజినెస్ హెడ్ సౌరభ్ కుమార్ తెలిపారు.

## ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో వాహనాదారులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ అదనపు డిసిపి -2 ప్రసాద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బుధవారం సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ.సి.పి. సంపత్‌కుమార్ పాల్గొని వాహనదారులకు ప్రత్యేకంగా తగిన కౌన్సిలింగ్ ఇచ్చి,రాంగ్ సైడ్,ట్రిపుల్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌ను ఈనెల 28వ తేదివరకు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వాహనాదారుల ందరు తప్పని సరిగ్గా ట్రాఫిక్ నియమ నిబంధనలను పూర్తిగా పాటించాలని ఆయన కోరారు. ఈ ఆవేర్‌నెస్ కార్యక్రమంలో సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావుకూడ వాహనాదారులు తప్పని సరిగ్గా పాటించవల్సిన నియమ నిబంధనలను వారికితగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.లు శ్రవణ్,దేవ్‌దాస్‌తోపాటు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## " కేర్‌విత్‌జాయ్" ప్రచారంతో వివో

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గ్లోబల్ ఇన్నోవేషన్ బ్రాండ్ వివో తమ కస్టమర్‌ల ముఖాల్లో చిరునవ్వు తీసుకురావడానికి బ్రాండ్ ఎలా కట్టుబడి ఉందో హైలైట్ చేయడానికి 'కేర్‌విత్‌జాయ్' అనే హృదయాన్ని హత్తుకునే ప్రచారాన్ని ప్రారంభించింది. కస్టమర్ ఫోన్ రిపేర్ చేయబడిందని, సమయానికి డెలివరీ చేయబడిందని నిర్ధారించుకోవడానికి, ఫోన్ రిపేర్ ఎందుకు అంత ముఖ్యమైనదో తెలుసుకుని ఆశ్చర్యపరిచే విధంగా అన్ని అసమానతలకు వ్యతిరేకంగా ఒక వివో కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌ని ప్రచారం ప్రదర్శిస్తుం ది.కేర్‌విత్‌జాయ్ కి కట్టుబడి ఉన్న బ్రాండ్‌గా, వివో తన కస్టమర్‌లకు కొనుగోలు నుండి నమ్మకమైన విక్రయానంతర సేవ వరకు అవాంతరాలు లేని అనుభవాన్ని అందించడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. వివో లో 650+ కంపెనీ నిర్వహించే సర్వీస్ సెంటర్‌లు, ఆన్‌లైన్ సర్వీస్ ట్రాకింగ్, హోమ్ పిక్ అప్ డ్రాప్ ఆఫ్ సేవలు, సర్వీస్ డే సమయంలో సంతోషకరమైన ఆఫర్‌లు మరెన్నో ఉన్నాయి.

## వైశ్య లైమ్ లైట్ ఉమెన్-2022 ఫ్యాషన్ షోకేస్ ప్రెస్ మీట్‌లో పాల్గొన్న సినీ నటీమణులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మేరి గోల్డ్ హోట ల్‌లో బుధవారం వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ ఉమెన్-2022 ఫ్యాషన్ షో కేస్‌కు సంబంధించి ప్రత్యేకంగా ప్రెస్ మీట్ కార్యక్రమం జరిగింది. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ ఫౌండర్ శివకుమార్ ఇమ్మడి తోకల్సి ముఖ్య అతిథులు సినీ నటి అశ్విని శ్రీ,స్రవంతి కొక్కారావు,ఐశ్వర్య ఉల్లింగలతోపాటు పలువురు ఫ్యాషన్ అభిమానులు,మోడల్స్ పాల్గొని,షోకు సంబంధించిన వివరాలను ప్రదర్శించారు. ఈ నెల 26వ తేదిన వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ ఉమెన్ గ్రాండ్ గాలా అవార్డ్స్ నైట్ ఆఫ్ ద కొవెటెడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండర్ శివకుమార్ తెలిపారు.

## శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





హైదరాబాద్, మేజర్ న్యూస్ : అయ్యప్ప దీక్ష భక్తితో ఒక ముడి, శ్రద్ధతో మరో ముడి వేసేదే ఇరుముడి అని, మాట జారకుండా మాటిమాటికీ అయ్యప్పను తలచుకోవడం, శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం, మండల దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువే ఈ అయ్యప్ప దీక్ష అని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. బుధవారం బాచుపల్లిలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు, కార్పొరేటర్ ఆగంరాజు ఆధ్వర్యంలో జరిగిన శ్రీఅయ్యప్ప స్వామి మహా పడిపూ జకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, ఎన్ఎంసీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## భారత్- మయన్మార్ ద్వైపాక్షిక చర్చల్లో వినయ్ మోహన్ క్వాత్రా



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా రెండు రోజుల పర్యటన ముగించుకొని మయన్మార్ నుండి తిరిగి వచ్చారు. అక్కడ భద్రత, మానవ అక్రమ రవాణా, సరిహద్దు నిర్వహణ సవాళ్ల గురించి మాట్లాడారు. సరిహద్దు నిర్వహణ, భద్రత కొనసాగుతున్న ద్వైపాక్షిక సహకార ప్రాజెక్టులు, మయన్మార్‌లో ప్రజాస్వామ్య పరివర్తనకు భారతదేశం యొక్క మద్దతుకు సంబంధించిన ముఖ్యమైన ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిగాయి అని ప్రతినిధి అరిందమ్ బాగ్చి ట్వీట్ చేశారు. రెండు దేశాల మధ్య, ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించే అనేక ఒప్పందాలు కుదిరాయి. అదనంగా, పరస్పర ఆసక్తి ఉన్న వివిధ అంశాలపై కొనసాగుతున్న చర్చను ప్రోత్సహించడానికి సంస్థాగత నిర్మాణాలు ఏర్పాటు చేయబడ్డాయి.ద్వైపాక్షిక ప్రాజెక్టులు, సరిహద్దు నిర్వహణ సవాళ్లను చర్చించారు.